# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

Saturday 6-04-2024 Vol: 20 Issue: 7 Pages : 8 Rs 6.00



# Government Eyed illegal occupation of Temple Lands



## Chief secretary Shanti Kumari issued orders to Officials

## "Netidhathri" has the list of Land Grabbers

Exclusive



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- Give the information illegal land occupations
- Now government focussing on land registrations held at Covid-19 period
- Inquiring on disappeared Bhudan lands
- Collecting information on lands occupied in previous ten years
- Who deceived farmers?




- Now time came to dig out the illegal activities
- Critical period for land grabbers
- Officials responsible for such registrations may face inquiry
- Since three years Netidhatri continuously published stories
- Now government responded to such stories
- C.S. Shantakumari issued orders for total report on this issue

- 'Registrars' have key role in real fraud
- They have good share in these illegal transactions
- Now started real play

HYDERABAD, NETIDHATHRI

Today inclination towards looting,

2



# Government Eyed illegal occupation of Temple Lands



## Chief secretary Shanti Kumari issued orders to Officials

## "Netidhathri" has the list of Land Grabbers



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERABAD, NETIDHATHRI :

Today inclination towards looting, snatching and preserving became pleasure giving activity. Land grabbing is not knew for present history. It prevailed even at the time of kings. Really speaking number of wars fought against only for fertile lands. In those days there was no individual land ownership. The lands under king were cultivated by the people. In later period when the attitude of 'this land is mine' started then began the land business. Now this land business took other dimension which we otherwise called real estate. Now everywhere there increased lot of pressure on land especially for building apartments or commercial establishments etc. At the beginning this real estate business held legally following all rules and regulations in force. Gradually this business transformed into multiple dimensions that paved way for illegal activities. Sometimes lands belong to poor people occupied by luring them with small payments. Such people didn't know the fact behind such luring, sold out their lands with cheaper rates. Then gradually realtors felt instead of taking the lands of poor, it is very easy for them to grab the government lands. With this trend now lakhs of acres in Telangana have gone under illegal occupations. In past, land lords used to donate lands for Temples. Now such lands became centre point for illegal occupations. Land grabbers now focused on such 'inaam' lands. In order to occupy them at any cost, they are indulging fraudulent activities luring the officials. In reality occupying such lands not only illegal but also treated as criminal activity. If anybody indulges in such activities, may be punished under criminal proceedings. Still the immoral people are not hesitating to occupy such lands, utilising the loop holes in the acts. With this in previous ten years period thousands of temple lands gone under real estate business. Such corrupted people even not hesitated to occupy the lands given to poor under 'Bhudan movement'. Those who occupied such lands are very much close to political leaders. Sometimes they may be relatives of the government officials. Those who occupied the government lands became like wonder tree (kalpataruvu) for real estate business people. Like that, the offences enter upon in land occupations became like golden mask for real estate business. Now these business people inquiring about the places where government lands are present, luring the registrars and make them to transfer such lands in their names.

In previous 'Neti Dhatri' wrote number of stories on such fraudulent activities taking place in Telangana State. Higher officials indifferent towards these illegal occupations and they felt that raising land rates is the symbol for development. They have not made any attempt to know the fact, if real boom is there or in the name of boom fraudulent activities were being taking place? Even 'Neti Dhatri' published number of stories against this fraud; nobody in the government took care. Now new government came to power. Revanth Reddy also raised this land grabbing issue number of previous occasions. As per his assurances now he has been concentrating on such illegal activities and giving instructions to officials to make inquire about them. In this background C.C. Santhakumari recently conducted review meeting with officials and directed them to list out those lands under occupation and actual land area under government possession. With this act now fraudulent people remain in fear of action against them. Actually they felt, Revanth Reddy government also continue like previous one. But after coming to power Chief Minister has been showing what he is! Now he has been concentrating on land grabbing activities took place in previous years.

During Covid-19 period remain a dangerous time when people fell in deep fear about their lives. In such circumstances automatically land registrations reached to bottom level which is the main income source for the government. So government gave instructions to officials to take steps to increase income on registrations. This had given good opportunity for real estate business people and registrars to indulge in fraudulent activities. Then land mafia began to inquire about government lands in various places and continued their occupations. As usually the Revenue and Registration officials extended their cooperation to them. Really speaking without their assistance, it is impossible for anybody to identify such lands. Like that officials made registration such lands in the name of real estate business people. Another tragedy is that, when large number of people in villages feared comes out of their houses due to Corona Virus. Taking this as an advantage, Hundreds of acres of lands belong to poor people had been registered in the name of real estate business men. Hundreds of acres of assigned lands allocated to dalits were also registered in favour of political leaders. They also attacked dalits who want to enter into their lands. Police cases filed against such poor people and harassed them physically as well as mentally. Number of innocent people died of mental agony caused by land loss. There were incidents that, some realtors occupied the assigned lands belong to dalits and constructed apartments. 'Neti Dhatri' exposed all these activities but left in vain. Land grabbing's took place from Hyderabad to Adilabad and Mahabubnagar to Khammam. Officials in the lure of getting huge amounts as bribes from realtors have made illegal registrations in favour of business people. The main aim of the officials was to settle in their lives with earning sufficient money. In this background, government lands, assigned lands, Bhudan lands, temple lands...like every type of lands fraudulently registered to realtors. In these transactions officials accumulated fixed properties and land grabbers earned crores of rupees. In recent some of such officials caught and if inquiries go further deep the illegal activities of number of officials will come out. There will be possibility to recover such occupied lands.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత వార్తలకు నిజరూపం
# నేటిధాత్రి®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శనివారం | 6-04-2024 | సంపుటి : 20 | సంచిక : 8 | పేజీలు : 8 | రూ॥ 6.00




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# ఎండల్లో ప్రచారం..
# ప్రాణాలతో చెలగాటం



## కార్యకర్తల్లారా జాగ్రత్త !



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



- బతికుంటే బలుసాకు తినొచ్చు.
- కరువు కాలంలో అది కూడా దొరక్కపోవచ్చు.
- ఏ నాయకుడు సాయానికి రాడు.
- ఎన్నికలైపోతే ఏ నాయకుడు గుర్తుంచుకోడు.
- జ్ఞాపకం చేసుకునే వారుండరు.
- ఎగేసుకొని వెళ్లి ఎండల్లో తిరగొద్దు.
- ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.
- కుటుంబాలను ఆగం చేసుకోవద్దు.
- బీరు, బిర్యానీలకు ఆశపడొద్దు.

## మీ కుటుంబ సభ్యులను దిక్కులేనివారిని చేయొద్దు.

"అసలే ఎండా కాలం సూరయ్య సుర్రు మంటున్నాడు. భగభగ మండి పోతున్నాడు. ఏడు గంటలకే నిప్పులు కురిపిస్తున్నాడు. సాయంత్రం ఏడైనా గూటికి చేరనంటున్నాడు. మధ్యాహ్నం మరీ మంట మీదుంటున్నాడు. బైటకెళ్తే బిడ్డా మీ సంగతి చూస్తానంటున్నాడు. నీళ్లెన్ని తాగిన కడుపు సల్లగ కాకుండా గడగడలాడిస్తున్నాడు. ఎండల్లో ఎన్నికలు ఎవరినడిగి పెట్టుకున్నారని మరింత కోపానికొచ్చినట్లున్నాడు. అందుకే వారం రోజుల కింద దాకా సల్లగనే వున్న వాతావరణంలో బొగ్గుల కొలిమి అంటించాడు. ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాడు.నా ఎండ ప్రచండ తాపాన్ని తట్టుకునేది వుండే బైటకు రండి అని సవాలు విసురుతున్నాడు."

**హైదరాబాద్ , నేటిధాత్రి:**

అసలే! ఎండా కాలం. సూరయ్య సుర్రుమంటున్నాడు. భగభగ మండిపోతున్నాడు. ఏప్రిల్ మొదటి వారంలోనే 40 డిగ్రీలు దాటి పరుగులు పెడుగుతున్నారు. ఏడు గంటలకే నిప్పులు కురిపిస్తూ వస్తున్నాడు. సాయంత్రం ఏడుగంటలైనా గూటికి చేరనంటున్నాడు. మధ్యాహ్నం మరీ మంటెక్కి వుంటున్నాడు. బైటకెళ్తే బిడ్డా మీ సంగతి చూస్తానని హెచ్చరిస్తున్నాడు. నీళ్లెన్ని తాగినా కడుపు చల్లగ కాకుండా గడగడలాడిస్తున్నాడు. ఎండల్లో ఎన్నికలు ఎందుకు పెట్టుకున్నట్లు, నాతోనే పరాచికాలా అన్నట్లు ఉరిమురిమి చంద్రనిప్పులు కక్కుతున్నాడు. వారం రోజుల క్రితం దాకా చల్లగా వున్న సూరీడు ఒక్కసారిగా వాతావణాన్ని బొగ్గుల కొలిమి చేశాడు. ఎండ ప్రచంఢ తాపాన్ని పెంచి బైటకు రండి అని సవాలు విసురుతున్నాడు. మరి ఇలాంటి వేళ ఎన్నికల ప్రచారం అంటే అభ్యర్థులే కాదు, నాయకులు, క్యాడర్ బాగా ఆలోచించుకోవాలి. రోడ్లమీద ర్యాలీలు, రోడ్‌షోలు, కార్నర్ సభలు, ఇంటింటి ప్రచారాలు పెట్టుకోవద్దు. ఉదయం వేళ కొద్ది సేపు, సాయంత్రం ఎంత సేపైనా ప్రచారం పర్వం కొనసాగించుకోవాలి. కాని ఉదయం పది తర్వాత నుంచి ప్రచారం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమే అవుతుంది. ఇంటింటి ప్రచారం చేయడం కొంత మేలే అయినా, రోడ్‌షోలు వంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ పెట్టుకోకూడదు. సభలు,

8 లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# నేటిధాత్రి ®

నిర్భయమైన వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



శనివారం | 6-04-2024 | సంపుటి : 20 | సంచిక : 8 | పేజీలు : 8 | రూ॥ 6.00


# రైతులు ధైర్యంగా ఉండాలి

- ఎండిన పంటపొలాలు పరిశీలించిన కేసీఆర్
- ఎన్నికల తర్వాత 10 వేల మందితో మేడిగడ్డ ముట్టడి





**కరీంనగర్, నేటిధాత్రి :** రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోసవుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయాయని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఎన్నికల తర్వాత 10 వేల మందితో మేడిగడ్డ ముట్టడి..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పర్యటన కొనసాగుతున్నది. మొదట కరీంనగర్ రూరల్ జిల్లా ముగ్ధంపూర్‌లో వర్షాభావంతో ఎండిన పంటలను ఆయన పరిశీలించారు. పంట నష్టంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు భరోసా చెప్పారు.

అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లిలో పర్యటించారు. గులాబీ దళపతికి రైతులు ఎండిపోయిన వరిపైరుని చూపిస్తూ గోడును మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ అన్నదాతలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఎన్నికల తర్వాత మేడిగడ్డకు 10వేల మంది రైతులతో కలిసి ముట్టడికి వెళ్దామని పిలుపునిచ్చారు. పంటలకు నీళ్లు రాకుండా ఎలా ఆపుతారో చూద్దామని.. పోరాటానికి రైతులంతా సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం శాభాష్‌పల్లి వద్ద మధ్య మానేరు జలాశయాన్ని పరిశీలించారు.

# శాంతి స్వరూప్ కన్నుమూత

- తొలి తెలుగు న్యూస్ రీడర్గా ప్రఖ్యాతి
- సీఎం రేవంత్, మాజీ సీఎం ఆర్ సంతాపం





**హైదరాబాద్, నేటిధాత్రి :** తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం శాంతిస్వరూప్ గుండెపోటుతో యశోదా ఆస్పత్రిలో చేరారు. శాంతిస్వరూప్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్‌లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి వార్తలు ప్రజలకు వినిపించారు. తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ చేసే వరకు శాంతి స్వరూప్ వార్తలు చదివారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తొలి తరం న్యూస్ రీడర్‌గా తెలుగు ప్రజలు అందరికీ సుపరిచితులైన శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. 1983 నుంచి న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేసుకున్నారని రేవంత్ కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని రేవంత్ పేర్కొన్నారు. దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మృతిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. టీవీలో వార్తలను చదివే తొలితరం న్యూస్ రీడర్‌గా శాంతిస్వరూప్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని కేసీఆర్ తెలిపారు. మీడియా రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. శాంతిస్వరూప్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు



**హైదరాబాద్, నేటిధాత్రి:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వాహనాన్ని పోలీసులు శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర మండలం ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు డిప్యూటీ సీఎం పూర్తిగా సహకరించారు. డిప్యూటీ సీఎం వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. తనిఖీకి సహకరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.



- ఇక మరోమారు ఓటేసే ధైర్యం ప్రజలు చేయరు
- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- పార్టీ నేతల సమావేశంలో హరీష్ రావు

**మెదక్, నేటిధాత్రి :** తెలంగాణ ప్రజల పరిస్థితి అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థికి మద్దతుగా మెదక్ నియోజకవర్గం పాపన్నపేటలో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశారన్నారు. ఒకసారి



# అన్న వస్త్రాల కోసం పోతే..
# ఉన్న వస్త్రాలు పోయాయి

## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు

మోసపోయారు.. మళ్లీమళ్లీ మోసపోతారా అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ వాళ్లు నట్టేట ముంచారన్నారు. డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. ఇప్పటికీ దిక్కలేదని, అప్పు కట్టాలని రైతులకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని గుర్తు చేశారు. రూ.2లక్షలు రుణమాఫీ కానివాళు బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని కోరారు. ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదని, పక్కపార్టీ వాళ్ల ఇండ్ల చుట్టు రేవంత్‌రెడ్డి తిరుగుతున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రైతులను గాలికి వదిలేసిండని.. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చురుకు పెడితేనే కాంగ్రెస్ దారికొస్తుందన్నారు. మేం రైతుబంధు ఇస్తామంటే ఎన్నికల కమిషన్‌కు కంప్లయింట్ చేసి ఆపిందని.. రైతుబంధు దుక్కికో.. నాటుకో ఉపయోగపడే డబ్బులు పంట కోతకొచ్చినా రైతుబంధు రాలేదన్నారు. రైతుబంధు కోసం మేం ఉంచిన డబ్బులు కాంగ్రెస్ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని.. కాంగ్రెస్ పాలనలో కరెంటు మోటర్లు కాలిపోతున్నాయని తెలిపారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడంటే అప్పుడు నీళ్లిచ్చామని.. రెండు పంటలు పండించుకునేలా కేసీఆర్ నీళ్లిచ్చారన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

కాంగ్రెస్ పాలనలో నీళ్లు తగ్గి కన్నీళ్లు పెరిగినయన్నారు. రూ.4వేలు పెన్షన్ ఇచ్చే వరకు రేవంత్‌కు అవ్వాతాతల కాళ్లు వత్తాలన్నారు. జనవరి నెల పెన్షన్ రేవంత్ సర్కారు ఎగ్గొట్టిందని.. అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే వాళ్ల అబద్దాలను ఆమోదించినట్లేనన్నారు. ఆడబిడ్డల ఖాతాల్లో ప్రతినెలా రూ.2500 వేస్తామని రేవంత్ మోసం చేశారని.. కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలు అమలు చేస్తారని చెప్పారు. కల్యాణలక్ష్మి లక్షకు తోడు తులం బంగారం ఇస్తానని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేలు ఇస్తామని రేవంత్ మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పలేదని అసెంబ్లీలో మంత్రి భట్టి అబద్దాలాడరన్నారు. కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలకు రేవంత్ నియామకపత్రాలు ఇచ్చారన్నారు. చదువుకునే అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామని మోసం చేశారని.. ఇన్ని మోసాలు చూసినంక కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే వరకు వెంటాడుతామన్నారు. దుబ్బాక ప్రజలను బీజేపీ రఘునందన్‌రావు మోసం చేశారన్నారు. రఘునందన్‌రావుని దుబ్బాక ప్రజలు బండకేసి కొట్టారన్నారు. పదేళ్లలో సామాన్యులకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ పాలనలో పెట్రోల్, డీజిల్, అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగాయని.. రాముడి పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



# స్థానికుడిని గెలుపించుకుందాం..
# వలస వాదిని తరిమి కొడదాం

**నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:** రానున్న రోజుల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి స్థానికుడు అయిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలుపించుకుందామని, వలస వాదిని అయిన మల్లురవిని తరిమి కొడదామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీకే ప్యాలెస్ ఫంక్షన్ హాలులో జరిగిన అచ్చంపేట నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ప్రసంగించారు.

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ వంద రోజులు పూర్తి అయిన రుణమాఫీ చేయలేదన్నారు. ఇది పేదల కాంగ్రెస్ పార్టీ కాదని, రైతులను మోసం చేసే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి బనాయిస్తే విషయం తెలిసిన మరుక్షణమే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

అనంతరం బల్మూరు మండలం మైలారం వద్ద అక్రమ మైనింగ్‌ని అడ్డుకునేందుకు వెళ్లిన గువ్వల బాలరాజు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను వంటిమామిడి సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రంగినేని అభిలాష్ రావు, మున్సిపల్ చైర్మన్ నరసింహా గౌడ్, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే రైతులకు స్వర్ణయుగం

## సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, నేటిధాత్రి :** కేసీఆర్‌తోనే రైతులకు స్వర్ణయుగం అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన పదేళ్లలో కేసీఆర్ రైతును రాజు చేశారని, వ్యవసాయం పండుగ చేశారన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు రైతు బంధు, సమయానికి రైతులకు విత్తనాలు ఎరువులు అందించారని చెప్పారు. మే, జూన్ నెలల్లో 45, 50 అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కూడా ప్రజలు ఎవరూ బిందెలు పట్టుకుని రాలేదని తెలిపారు.

ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులకు కరువు తెచ్చిందని పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికలు ఉన్నపుడే మాత్రమే చేయాలని, రైతుల జీవితాలతో కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం 2000 మంది రైతులతో డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో ఒక రోజు దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
06-04-2024 శనివారం



# వేసవికాలంలో 108,102 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి





**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి :**
కమలాపూర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్నటువంటి108, 102 అంబులెన్స్ లను ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని పరికరాలు,రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బ కి గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో పైలట్ కేదారి,ఈఎంటి ఉపేందర్, కెప్టెన్ తిరుపతి పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**పరకాల, నేటిధాత్రి :**
శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడలిలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి విగ్రహ కమిటీ అధ్యక్షులు బొచ్చు ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ,కాంగ్రెస్ పరకాల మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్జీవన్ రావు దేశానికి దళిత సమాజానికి ఎన్నో సేవలు అందించడం జరిగిందని ఆయన యొక్క సేవలను గుర్తు చేశారు. మన హక్కుల కోసం బిచ్చం ఎత్తుకోవద్దని పోరాటం చేసి సాధించుకోవాలని నినాదించిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గూడెల్లి సదన్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, రాయపర్తి ఎంపీటీసీ మల్లారెడ్డి,రమేష్,మార్క రఘుపతి గౌడ్,బండి సదానందం గౌడ్,నల్లెల అనిల్, అల్లం రఘునారాయణ,ఏకు రవికుమార్,కొత్తపెల్లి రవి, చెరుపల్లి మొగిలి,బుర్ర రాజమౌళి గౌడ్,మడికొండ లలిత,లక్కం వసంత,బొచ్చు జెమిని,బొచ్చు రవి, మురళీధర్,లక్కం శంకర్, మల్లేశం,ఎండి గౌస్,మరుపట్ల ఐలయ్య,అజయ్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీ.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్ అందుకున్న సిద్ధార్థ్ రాజ్

- సి.వి రామన్ టాలెంట్ టెస్ట్‌లో, వరంగల్ "సంఘమిత్ర టెక్నో స్కూల్" విద్యార్థికి మొదటి ర్యాంకు
- హైదరాబాద్ లో సుచిరిండియా సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రధానం
- 31వ సర్ సి.వి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సామాజిక సేవాసంస్థ సూచిరిండియా ఫౌండేషన్




**నేటిధాత్రి, వరంగల్ :**
సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 31వ సర్ సి.వి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో, వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. దేశ వ్యాప్తంగా మరియు తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 31వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 1500పాఠశాలల నుండి ఒక లక్ష మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. అందులో 16మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, 16 మంది స్టేట్ ర్యాంకర్స్‌కి, అలాగే 396 మంది విద్యార్థులకు డిస్ట్రిక్ ఫస్ట్ ర్యాంకర్స్, టీచర్లకు 8మందికి గురు బ్రహ్మ అవార్డ్స్, రాష్ట్ర స్థాయి మెడల్స్ మరియు జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యార్థులకు హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని, శ్రీసత్యసాయి




నిగమాగమంలో అవార్డులు ప్రదానం చేశారు. అందులో భాగంగా వరంగల్ జిల్లా దేశాయిపేట రోడ్డులో ఉన్న "సంఘమిత్ర టెక్నో స్కూల్" లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి కందికొండ సిద్ధార్థ్ రాజ్ రాష్ట్ర వ్యాప్తంగా 4వ ర్యాంకు, వరంగల్ జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా హైదరాబాద్ లోని సాయి వేడుకల మందిరంలో నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్ లో ముఖ్య అతిథి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ రెడ్డి, అలాగే ప్రముఖ గేయరచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా సిద్ధార్థ్ రాజ్ అవార్డ్ అందుకున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ రాజ్ మాట్లాడుతూ సంఘమిత్ర టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్ సార్, వెంకట్ రెడ్డి సార్, స్కూల్ టీచర్ల ప్రోద్బలంతో జిల్లా ర్యాంకు సాధించాను అని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు నర్సంపేటలో రైతు నిరసన దీక్షా

- సాగునీరు అందక ఎందుతున్న పంటలు.
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన దీక్ష కార్యక్రమం.



**నర్సంపేట, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో సకాలంలో పంటలకు సాగునీరు అందించకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అందుకు నిరసన నేడు నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో రైతు నిరసన దీక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అందుకు గాను మాజీ ఎమ్మెల్యే ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు రకాల పంటలకు సాగునీరు అందక ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయని వెంటనే పంటలకు సరిపడా నీళ్లు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న మిర్చి, ఇతర పంటలకు నష్టపరిహారం కింద రూ.25 వేలు చెల్లించాలని,వరి, మొక్కజొన్న పంటలతో పాటు ఇతర పంటలకు ఎన్నికలలో ఒప్పుకున్న ప్రకారం క్వింటాల్ కు రూ.500 బోనస్ అదనంగా చెల్లించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు, రూ. 2 లక్షల రుణమాఫీ చేసి రైతు బీమా, రైతుబంధు, కౌలు రైతును ఆదుకోవడం ,వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద 9 గంటలకు రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపదుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ రైతులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అన్ని అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

## జాతీయస్థాయి బాక్సింగ్‌లో కాంస్య పతకం

# సాధించిన వరంగల్ అమ్మాయి

- బాక్సింగ్ కోచ్ శ్యాంసన్ ఆధ్వర్యంలో శిక్షణ
- తనుశ్రీకి మరియు కోచ్ శ్యాంసన్ కి ఘనంగా సన్మానం
- కోచ్ శ్యాంసన్ శిక్షణలో ఆర్మీ , పోలీస్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

**హన్మకొండ, నేటిధాత్రి:**
యూపీలోని నోయిడాలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో హనుమకొండ జిల్లా హసన్పర్తికి చెందిన శీలం తనుశ్రీ కాంస్య పథకాన్ని సాధించింది 64- 67 కేజీల విభాగంలో ఢిల్లీ క్రీడాకారులతో తలపడి తనుశ్రీ మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ ను సొంతం చేసుకుంది. హసన్ పర్తి మండలం కోమటిపల్లి గ్రామాని కి చెందిన సందెల శ్యాం సన్ కోచ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ ముందంజలో నిలిచింది. తనుశ్రీ మరియు కోచ్ శ్యాం సన్ లను క్రీడాభిమానులు మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. తదుపరి తనుశ్రీకి మరియు కోచ్ శ్యాం సన్ కి ఘనంగా సన్మానం చేశారు. జాతీయస్థాయి బాక్సింగ్ పోటీల్లో కాంస్య పథకం సాధించిన శీలం



తనుశ్రీని మరియు కోచ్ శ్యాంసన్ లని హసన్పర్తి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సన్మానించారు. తనుశ్రీ తల్లిదండ్రులు మాట్లాడుతూ కోచ్ శ్యాంసన్ తన శిక్షణలో చాలామంది విద్యార్థులకు ఆర్మీ మరియు పోలీస్ ఉద్యోగాలు వచ్చాయని రానున్న రోజులలో చాలామంది విద్యార్థుల బతుకులు బాగుపడతాయని అన్నారు. తొలుత ఎర్రగట్టు క్రాస్ నుంచి హసన్పర్తి వరకు ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్, చంద్రమోహన్, సురేందర్ గౌడ్ సురేందర్ రెడ్డి, బాక్సింగ్ ఉమ్మడి జిల్లా సెక్రెటరీ నరసింహ రాములు, పార్థసారథి, చకిలం రాజేశ్వరరావు మరియు బాక్సర్ మధు బండారి పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు జయంతి



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని ఎస్టి గర్ల్స్ కళాశాలలో ఏబిఎస్ఎఫ్ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వతంత్ర ఉద్యమంతోపాటు సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని దేశం కోసం ఎనలేని కృషి చేశారని అదే విధంగా దళితుల హక్కులు,అభ్యుదయ కోసం నిరంతరం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త ఆయన అని పేర్కొన్నారు. కాగా ఆయనకు భారత రత్న అవార్డు ఇవ్వాలని ప్రభుత్వానికి నిన్నవించారు. ఈ కార్యక్రమంలో స్వప్న ,శ్రీలత ,కావ్య ,రమ్య సుమలత ,భాగ్యశ్రీ. అనిత సౌజన్య ,ప్రణీత ,సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు

**నర్సంపేట నేటిధాత్రి :-**
మన భారతదేశం స్వాతంత్ర సమర యోధుడు కుల రహిత సమాజం కోసం పోరాడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశం తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జన్మదిన సందర్భంగా నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో విశిష్ట సేవ నేషనల్ అవార్డు గ్రహీత దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు బంగారం వ్యాపారవేత స్వామి రాపర్తి జగన్నాథం బాదవతశక్రు మాటేదు సాంబన్న అల్లం రాజు అక్క గండికోట సమ్మక్క గణిపాక అశోక్ డి సి బాబారాపోలు వెంకన్న దేవ్ సింగ్ కదిరి వెంకన్న గట్టు సాయి



మరికొంతమంది జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలు లేసి ఘనంగా నివాళు లర్పించినారు ఆయన భారతదేశాన్ని చేసిన సేవలను ఇమ్మడి బాబు కొనియాడినాడు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన పెండెం రామానంద్



**నర్సంపేట, నేటిధాత్రి :**
కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓర్సు వెంకన్న-సాయమ్మ దంపతుల కుమారుడు రాజశేఖర్-త్రివేణిల వివాహానికి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడెపు రామదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ బాయి, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నాయకులు బీరం భాస్కర్ రెడ్డి, కొప్పు అశోక్, గద్ద అఖిల్, మేడం కుమార్, తక్కళ్లపల్లి ఉమాదేవి, బాణాల ప్రసన్న, గద్ద జ్యోతి, నకినబోయిన అమల, అడ్డగట్ల రాజేందర్, వాంకుడోత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్షత చూపిన ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
మాజీ తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాన్ని విస్మరించిన ఎంపిడిఓ నరసింహమూర్తి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఎస్సీ ఎంపిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు జన్ను జయరావు మాట్లాడుతూ తొలి దళిత ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతిని అన్నిప్రభుత్వ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికి కూడా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయంతి ఉత్సవాన్ని విస్మరించి నిర్వహించకపోవడం చాలా బాధాకరమని కేవలం దళిత ఉప ప్రధాన అనే ఉద్దేశంతో కార్యక్రమానికి హాజరుకాకుండా జయంతి వేడుకలు నిర్వహించని ఎంపిడిఓ నరసింహమూర్తి



పై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, తెలంగాణ విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్, రాజేందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరలో ప్రైవేట్ వ్యక్తుల హవా..!

- వాహనాల పార్కింగ్ టెండర్ పూర్తయిన పైసా వసూల్..
- టెండర్ రద్దు ప్రకటనలకే పరిమితమా..?
- అందరికీ మామూళ్లు ఇచ్చినం.. టెండర్ గడువుతీరినా డబ్బులు వసూల్ చేస్తాం..
- వాహనాల పార్కింగ్ లో ఎవరివాటా ఎంతా..?
- చోద్యం చూస్తున్న పంచాయితీ అధికారులు..!









**వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో పంచాయతీ అధికారులు చేతులెత్తేయడంతో ప్రైవేట్ కొనసాగుతున్నది. జాతరకు వెళ్లే భక్తుల నుండి వాహనాల పార్కింగ్ పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తూ వారు ఆడింది ఆట పాడింది పాటగా మూడు మూడు పువ్వులు ఆరుకాయలుగా వారి దందా సాగుతున్నది. వాహనాల వాహనాల పార్కింగ్ కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన టెండర్ వ్యవహారంలో ఆ టెండర్ దక్కించుకున్న ఒక ప్రైవేటు వ్యక్తి గ్రామపంచాయతీ అధికారులు నిర్ణయించిన రేట్లకు విరుద్ధంగా నిర్వహించడం పట్ల నేటిధాత్రి పతనానికి స్పందించిన సంబంధిత మండల పంచాయతీ అధికారి వారి టెండర్ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ పంచాయతీ అధికారుల మాటలను లెక్కచేయకుండా అదే రీతిలో అధిక చార్జీలు వసూలు చేశారు. అయినప్పటికీ వారి టెండర్ గడువు ఈ నెల 4 వరకు ముగిసింది. కానీ టెండర్ వేసిన నిర్వాహకులు వారి అక్రమ వసూళ్ల దందాను అదే స్థాయిలో కొనసాగిస్తూ జాతరకు వచ్చే భక్తులను భయాందోళనలకు గురి చేస్తున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు.

### వాహనాల పార్కింగ్ టెండర్ పూర్తయిన పైసా వసూల్...

కొమ్మల జాతర లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం వెళ్తున్న భక్తుల నుండి ప్రైవేట్ వ్యక్తులు వాహనాల టాక్సీల పేరుతో దోపకాలకు పాడుతున్నారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. వాహనాల పార్కింగ్ గడువు ఈనెల 4తో పూర్తయినప్పటికీ కొందరు ప్రైవేటు వ్యక్తులు జాతర చుట్టూ ఉన్న ప్రధాన రహదారుల వద్ద కాపుగాసి బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు.

### టెండర్ రద్దు ప్రకటనలకే పరిమితమా..?

జాతరలో వచ్చే భక్తుల నుండి వాహనాల పార్కింగ్ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని నేటి ధాత్రిలో వచ్చిన కథనం ప్రకారం ఆ టెండర్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ మాటలు ప్రకటనల వరకే పరిమితమయ్యాయని భక్తులు ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారుల మాటలు పెడచెవిన పెట్టని సదరు వ్యక్తిపై చర్యలు ఉండవా అని ప్రశ్నిస్తున్నారు.

### అందరికీ మామూళ్లు ఇచ్చినం... టెండర్ గడువుతీరినా డబ్బులు వసూల్ చేస్తాం..

కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి జాతరలో వాహనాల పార్కింగ్ టెండర్లు రద్దు మరియు గడువు పూర్తయినప్పటికీ డబ్బులు ఎలా వసూలు చేస్తున్నారని దర్శనానికి వెళ్తున్న భక్తులు ప్రశ్నించగా ఇక్కడ మేము అందరికీ మామూళ్లు ఇచ్చినం.. మా ఇష్టం వచ్చినట్లుగా నిర్వహిస్తాం. మీరు జాతర లోపలికి వెళ్లాలంటే పార్కింగ్ ఫీజు కచ్చితంగా కట్టాల్సిందే అని బెదిరింపులకు గురి చేస్తున్నారని దర్శనానికి వచ్చిన భక్తుడు బానోతు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయితీ కార్యదర్శికి సమాచారం ఇచ్చిన కూడా నేను ఏమి చేయలేను అని అది వారి ఇష్టం అని దురుసుగా సమాధానం చెప్పడానికి భక్తుడు రమేష్ ఆరోపించారు.

### చోద్యం చూస్తున్న పంచాయితీ అధికారులు..!

లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో ప్రైవేట్ వ్యక్తులు వాహనాల పార్టీ పేరుతో డబ్బులు వసూలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని భక్తుల ఆరోపిస్తున్నారు. భక్తి కోసం వస్తున్న భక్తుల వద్ద నిలువు దోపిడీ చేస్తు ఇంత దందా జరిగినప్పటికీ అధికారులు వారి పట్ల చర్యలు తీసుకోకపోవడం పట్ల అంతర్యం ఏమిటి అని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

### వాహనాల పార్కింగ్‌లో ఎవరివాటా ఎంతా..?

వాహనాల పార్కింగ్ పట్ల అధికంగా వసూలు చేస్తున్న ఆ టెండర్ వ్యక్తిపై పలువురు ఫిర్యాదు చేసినప్పటికీ ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని భక్తులు, ప్రజలు అడుగుతున్నారు. గడు దాటిన తర్వాత డబ్బులు ఎలా వసూలు చేస్తారని భక్తులు



జీపుకు రూ.100 వసూల్ చేశారని ఆరోపిస్తున్న భక్తుడు బానోతు రమేష్.

అడిగితే మేము ఎవరికీ ఇచ్చే మామూళ్లు వారికి ఇస్తున్నాము మీరు కచ్చితంగా పార్కింగ్ చార్జి చెల్లించాల్సిందే అని భక్తులను డిమాండ్ చేస్తూ భయాందోళనకు గురి చేయడం పట్ల అసలు రహస్యం ఏమిటి అని అలాగే ఈ దందాలో ఎవరి వాటా ఎంత అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర లో దర్శనం కోసం వస్తున్న భక్తుల వద్ద నుండి పార్కింగ్ చార్జీల పేరుతో నిలువు దోపిడీ చేయడం పట్ల సంబంధిత అధికారుల నిర్లక్ష్యం అద్దం పట్టినట్టు ఉన్నదని ఆరోపిస్తున్నారు. అందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నిజాంపేట, నేటిధాత్రి :**
నిజాంపేట మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ లో ని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కొమ్మాట బాబు, మాజీ ఎంపీటీసీ తమ్మలి రమేష్, దళిత సంఘాల నాయకులు గర్గుల శ్రీనివాస్, సంజీవ్, కొమ్మట స్వామి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరికలు కొంగు బంగారం చేస్తూ ప్రతి ఒక్కరిని చల్లగా కాపాడే శ్రీ పోచమ్మ తల్లి బోనాలను గ్రామంలో అత్యంత వైభవంగా జరుపుకున్నామని మండలం దేశ పల్లి గ్రామంలో అన్ని కులాల వారి ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించామని ప్రతి ఇంటి నుంచి మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని తరలిరాగా బైండరాజుల ను శివసత్తుల శిఖల ఆటోలతో గ్రామాల్లోని ప్రజలు పోచమ్మ తల్లి ఆలయం వరకు బోనాల జాతరను సాగించారు ఇట్టి పోచమ్మ తల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి కోరిన కోరికలు తీర్చిన దీవించమని వేడుకున్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని అన్ని కులాల వారు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే .

**భూపాలపల్లి, నేటిధాత్రి:** బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉ పప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బడుగు బలహీ నవర్గాల కోసం బాబు జగ్జీవన్‌రామ్ కృషి చేశారన్నారు. జగ్జీవన్‌రామ్ అందరికీ అదర్శప్రాయుడని కొనియా డారు. వివక్ష లేని సమాజం కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారని, దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారన్నారు. కుల రహిత సమాజం కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ స్పెషల్ పార్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

## హక్కులు రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



➤హక్కులు చట్టరూపం దాల్చేలా పోరాడిన ఫైటర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ : బుద్ద భాగ్యరాజ్.



**కొల్చారం, (మెదక్), నేటిధాత్రి :**
తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా బుద్ద భాగ్యరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బుద్ద భాగ్యరాజ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూపకల్పన చేసి హక్కులు అందించడంలో కృషి చేశారు అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, పనిచేసి బడుగు బలహీన వర్గాల కోసం చట్టసభల్లో పోరాడిన విధానం ఆయన ద్వారా పొందిన మేలు మర్చిపోలేనిదని భాగ్యరాజ్ గుర్తు చేశారు. అతి చిన్న వయసులోని ఎమ్మెల్యేగా మంత్రిగా 50 ఏండ్ల గొప్ప పార్లమెంటరీగా 30 ఏళ్లు కేంద్రమంత్రిగా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలో బాధ్యతలు నిర్వహిస్తూ ఓటమె రుగని మహానేతగా ప్రపంచ రికార్డు పొందిన వ్యక్తి హరిత విప్లవ సృష్టికర్త యుద్ధ రంగ వ్యూహకర్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాజ్ తో పాటు తూప్రాన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నరసింహ రావు, జనరల్ సెక్రెటరీ గజ్జల కృష్ణ, వివిధ దళిత సంఘాల నాయకులు మల్లికార్జున గౌడ్, సర్గల రాములు, కాల కంటి సత్యనారాయణ, ప్రకాష్ పాస్టర్, మహమ్మద్ అప్సర్, మహేష్ యాదవ్, రవి ముదిరాజ్, బాయికాడి ఆంజనే యులు,రమేష్, పల్లెపాటి మాధవి, ఢిల్లీ పుష్ప, వివిధ నాయకులు మీడియా మిత్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో గౌడ కులస్తులు, గీత కార్మికుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ 5016 రూపాయలు విరాళం అందించారు. ఆ మొత్తం నగదును రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల, గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అని పూర్వం నుండి గౌడ కులస్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నీ ఇలవేల్పుగా కొలుచుకుంటూ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తామని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయవల్ల ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని, గౌడ కులస్తులు ,గీత కార్మికులతో పాటు గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బుర్ర రమేష్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ ముఖ్య సలహాదారు బుర్ర కుమారస్వామి గౌడ్, గౌడ సంఘాల జేఏసీ నాయకులుమాచర్ల నరసయ్య గౌడ్, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి వెంకట స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు బొడిగే అశోక్ గౌడ్, కమిటీ సభ్యులు బుర్ర శంకర్ గౌడ్, పాలకుర్తి ప్రవీణ్ కుమార్ గౌడ్ మాచర్ల సంతోష్ గౌడ్, తాళ్లపల్లి మహేందర్ గౌడ్,తాళ్లపల్లి దేవేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు. ?

## జైపూర్ మండల పరిధిలో విచ్చలవిడిగా బెల్టు షాపులు

**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో ఇందారం గ్రామంలో అనుమతులు లేని మద్యం దుకాణాల దందా జోరుగా కొనసాగుతుందని జామా మసీదు సమీపంలో ప్రాథమిక పాఠశాల ప్రక్కన కల్తీ మద్యం దుకాణాలు విచ్చలవిడిగా నడిపిస్తున్నారని నడిపించే వ్యక్తులపై అలాగే వారికి సహకరించే వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇందారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇలియాస్ గురువారం రోజున చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామికి వినతిపత్రం అందజేశారు.

### ఇంత జరుగుతున్నా అధికారుల నిర్లక్ష్య ధోరణి ఏంటి..

అదేవిధంగా జైపూర్ మండలం లోని ప్రతి గ్రామంలో బెల్టు షాపుల దందా ఇష్టానుసారంగా నడుస్తుంది. ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ కూడా బెల్ట్ షాపులు యధావిధిగా కొనసాగుతున్నాయని, వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపు యజమానులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తూ మరోవైపు వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని,బెల్ట్ షాపు నిర్వాహకులు సిండికేట్ గా మారి అక్రమ మద్యం దందాలను అక్రమంగా నడిపిస్తున్నారని, ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ వాళ్ళు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు



వాపోతున్నారు.గ్రామాలలో ఉదయం నుండి మొదలుకొని రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా బెల్ట్ షాపులలో మద్యం ఏరులై పారుతుందని, ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాల్లో బెల్ట్ షాపులు వందల సంఖ్యలో వెలుస్తున్నాయని, రాబోవు ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించాలని ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప బెల్ట్ షాప్ యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . గ్రామాలలో పేదలు, కూలీలు, యువకులు, మద్యానికి బానిసై పనులకు సైతం వెళ్లకుండా నిత్యం మద్యం మత్తులోనే వారి జీవితాలు తెల్లారి పోతున్నాయని, కుటుంబ కలహాలు ఎక్కువై సంసారాలు బజారున పడుతున్నాయని, ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి బెల్టు షాపులను నియంత్రించాలని, బెల్ట్ షాపుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. వినతిపత్రాన్ని అందుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా వీలైనంత తొందరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి

### ఆయన ఆశయాలను కోన సాగించాలి.

**కారేపల్లి, నేటిధాత్రి :**
కారేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాశ్ బిఆర్ఎస్ నాయకులు అడ్డ గోడ ఐలయ్య ఎస్ కె గౌస్ ద్దీన్ సోమం దుల నాగరాజు రాములు ఎస్సి ఎస్టి బిసి మైనార్టీ నాయకులు పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని చిట్ట చివరి పేద కుటుం బం వరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరే విధంగా అధికారులు కృషి చేసిన ప్పుడే మహనీయుల ఆశయాలు సాధించినట్లు అవుతుందని అన్నారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితా లలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం



నిదర్శనమని అన్నారు.బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారు భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

**గణపురం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్ గారి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకలు కెటిపిపి లోని సర్వీస్ భవనం 3. వ అంతస్తు సమావేశ మందిరంలో భారతదేశ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకను ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ ఆ మహనీయుని జీవితంలో ని కొన్ని సందర్భాలను తెలియజేశారు జవహర్ లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వ మొదటి క్యాబినెట్ సభ్యుడైన జగ్జీవన్ రామ్ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన స్వాతంత్ర సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త. నలభై ఏళ్ల పాటు భారత పార్లమెంట్ లో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారు. భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయం సూత్రాల యొక్క ప్రాముఖ్యత పై చాలా బలమైన ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మంది లో ఈయన కూడా ఉ న్నారు.

### జననం – బాల్యం..

జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని చాంధ్వా అనే చిన్న గ్రామంలో శోభిరామ్ మరియు వసంతిదేవి దంపతులకు 1908 ఏప్రిల్ 5 న జన్మించారు. వీళ్ళకి వ్యవసాయ భూములు ఉండేవి. జగ్జీవన్ రామ్ కి ఒక అన్నయ్య, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. అతను పిన్న వయసులోనే వినయపూర్వకమైన సామాజిక ఆరంభాలను కల్గి ఉన్నారు. 1914 లో స్థానిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన తర్వాత తన తండ్రి దురదృష్టకరమైన మరణం తర్వాత మిడిల్ స్కూల్కి వెళ్లి తర్వాత ఉన్నత విద్యను సాధించాడు. తర్వాత 1922లో అర్రా టౌన్ స్కూల్లో చేరాడు
తన తల్లి యొక్క సాటి లేని ప్రేమ మరియు మార్గదర్శకత్వంలో బాబు జగ్జీవన్ రామ్ తన మెట్రిక్యులేషన్ మొదటి భాగాన్ని విజయవంతంగా పొందాడు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి కలకత్తా విశ్వవిద్యాలయంలో చేరి 1931లో సైన్సు లో బ్యాచిలర్ డిగ్రీ పొందాడు. చదువుకునే వయసులోనే కులవివక్ష సామాజిక అసమానతలు యొక్క మొదటి అనుభవం ఇవన్నీ జగ్జీవన్ రామ్ జీవితంలో తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అంతే కాకుండా పాఠశాల రోజులలో మతపరమైన విభజనకు మరియు అంటరానితనానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేసిన సంఘటనలకు జగ్జీవన్ రామ్ ప్రసిద్ధి చెందారు వ్యక్తిగత జీవితం జగ్జీవన్ రామ్ జీవితంలో తన తండ్రి కీలకపాత్ర పోషించాడు. ఇతను తన తండ్రి నుండి మానవతావాదం, ఆదర్శవాదం మరియు స్థితిస్థాపకత యొక్క విలువలను నేర్చుకున్నాడుజగ్జీవన్ రామ్ జీవితంలో తన పట్ల చూపించిన కులావివక్షత కారణంగా సామాజిక అసమానత మరియు ఇతరుల పట్ల దాని దుష్ప్రవర్తనలకు వ్యతిరేకంగా చాలా గంబీరంగా ఉ న్నారుఅంటరానితనం యొక్క ఫౌల్ ఆచారాన్ని నిర్మూలించడానికి మహాత్మా గాంధీ చేసిన ప్రయత్నాలలో జగ్జీవన్రామ్ పాల్గొన్నారు. తర్వాత భారత స్వాతంత్రం కోసం స్వాతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. జూలై 1935 న జగ్జీవన్ రామ్ డాక్టర్ బతుకు మారితే ఇంద్రాణి దేవిని వివాహం చేసుకున్నారుపార్లమెంట్ జీవితం1940 డిసెంబర్ 10న వలసరాజ్యాల అధికారులపై జగ్జీవన్ రామ్ అసమ్మతి చర్యలు అతనిని అరెస్టు చేశాయి.అయినప్పటికీ త్వరలోనే జగ్జీవన్ రామ్ విడుదలయ్యాడు. తరువాత మహాత్మా గాంధీ యొక్క సత్యాగ్రహంలో తన ప్రయత్నాలను ఏకీకృతం చేశారు. భారత



రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో ప్రజలకు న్యాయమైన సమాజాన్ని కల్పించడానికి బాబు జగ్జీవన్ రామ్ దళిత జనాభా యొక్క సామాజిక మరియు రాజకీయ హక్కుల కోసం ధైర్యంగా వాదించారు. తరువాత జగ్జీవన్ రామ్ 1946లో జవహర్లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వ మంత్రివర్గం లో అతి పిన్న వయస్కుడు అయ్యాడు. తదుపరి స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి అయ్యాడు.1952 వరకు కార్మిక మంత్రిగా పని చేశాడు. బాబు జగ్జీవన్ రామ్ తన పదవీ కాలంలో హరిత విప్లవం విజయవంతంగా అమలు చేయడానికి కీలక పాత్ర పోషించారు. 1966 %--% 1967 వరకు ఏర్పడిన కార్మిక, ఉపాధి, పునరావాస మంత్రి విధులను ఆయన నెరవేర్చారు. బాబు జగ్జీవన్ రామ్ అప్పుడు రాష్ట్రపతి అయ్యాడు. 1974-75 వరకు వ్యవసాయ, నీటి పారుదల మంత్రి పదవిని కూడా ఆయన నిర్వహించారు. 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ( సిడబ్ల్యుసి )ప్రతినిధిగా పనిచేశారు 1936-1986 వరకు ఐదు దశాబ్దాలకు పైగా పార్లమెంటు సభ్యుడిగా నిరంతరాయంగా పాల్గొనడం మరియు దేశపౌరుల సంక్షేమం కోసం ఆయన చేసిన అంకిత భావానికి నిదర్శనం

### జగ్జీవన్ రాం పదవులు...

తన జీవితకాలంలో నిర్వహించిన పదవులు : 30 సంవత్సరాలుగా కేంద్ర శాసనసభ సభ్యుడు. భారతదేశంలో ఎక్కువ కాలం క్యాబినెట్ మంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు. 1946-52 వరకు కార్మిక మంత్రి 1952-56 కేంద్ర సమాచార శాఖ మంత్రి 1956-62 కేంద్ర రవాణా మరియు రైల్వే శాఖ మంత్రి 1962-63 కేంద్ర రవాణా మరియు సమాచార శాఖ మంత్రి 1966-67 కేంద్ర కార్మిక, ఉపాధి మరియు పునరావాస మంత్రి 1967-70 కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి 1974-77 వ్యవసాయ, నీటి పారుదల శాఖ మంత్రి 1977-79 భారత ఉప ప్రధానమంత్రి 1976-83 భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడిగా బాబు జగ్జీవన్ రామ్ 1986 జులై 6 న తుదిశ్వాస విడిచారు
ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు అడ్మినిస్ట్రేటివ్ పి.వి.వి. మురళి మోహన్ , ఎస్.ఇ. ఓ %డ% ఎం ఐ.వి.ఎల్. కోటేశ్వర రావు , ఎస్. ఇ. సి.హెచ్. పి. జే. రామకృష్ణ , రామ్ ముత్యాల రావు ఎస్.ఇ. సివిల్ ఇంజనీర్స్ రఘుపతి , రవీందర్ నాయక్ , సంతోష్ చందన్ సింగ్ మరియు ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు వివిధ సంఘాలు, ట్రేడ్ యూనియన్ మరియు ఆర్టీజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల జీవిత చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి

➤మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాలి
➤మహనీయుల చరిత్రను వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలి
➤జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి శ్రీజ

**ములుగు జిల్లా, నేటిధాత్రి :**
ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన%శీ% సమావేశ మందిరం లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మం ప్రారంభించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడా నికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతా యని అన్నారు మనదేశం దృఢంగా ఉ ంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావ రణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర




పోషించిన మహనీయుడు అని తెలిపారు బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ముంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి తుల రవి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కామ్రేడ్ గండి యాదన్న స్మారక భవనం నిర్మాణ ప్రారంభం

### సీపీఐ ఎంఎల్ మాస్ లైన్

**కారేపల్లి, నేటిధాత్రి :** దండి గుండె గల ఉక్కుమనిషి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు, సింగరేణి-కామేపల్లి సంయుక్త మండలాల మాజీ కార్యదర్శి అమరుడు కామ్రేడ్ గండి యాదగిరి అలియాస్ యాదన్న పేరు మీద ఏప్రిల్ 6న కారేపల్లి మండల కేంద్రంలో కామ్రేడ్ యాదన్న స్మారక భవనం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పెల్లి మండల కార్యాలయం నిర్మాణ ప్రారంభం చేస్తున్నట్టుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ డివిజన్ నాయకులు గుగులోతు తేజ అన్నారు. కామ్రేడ్ యాదన్న కారేపల్లి ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమని ఆయన త్యాగాన్ని కొనియాడారు మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ప్రభుత్వ ఉద్యోగాలను వదిలివేసి గిరిజనలు గిరిజనేతరులు పేదల సమస్యల పరిష్కారం కోసం విప్లవబాట పట్టారని అన్నారు నిత్యనిర్బంధాలు అరెస్టులు జైలు జీవితాన్ని ఎదుర్కొని ప్రజా ఉద్యమాన్ని కాపాడారని అన్నారు యాదన్న మార్చి 30న ఆరోగ్యంతో అమరత్వం పొందారు ప్రజా సమస్యల పరిష్కారం కై పోరాటాలు నిర్వహించి సమసమాజ స్థాపన కోసం పనిచేసిన యాదన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా సమస్యల పరిష్కారం నిలయంగా యాదన్న భవనం ఉండాలని కోరుతూ ఏప్రిల్ 6న కారేపల్లి మండల కేంద్రంలో కామ్రేడ్



గండి యాదన్న స్మారక భవనం నిర్మాణ ప్రారంభం చేయటం జరుగుతుంది సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కార్యాలయ నిర్మాణానికి మండలంలోని ప్రజలు ప్రజాస్వామికవాదులు విప్లవ శ్రేణులు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు మీడియా మిత్రులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఎక్సైజ్ కమిషనర్ అనుమతి తీసుకొని తెల్ల బెల్లం తెప్పించాం

**వనపర్తి నేటిధాత్రి:** వనపర్తి పట్టణంలో ఉగాది పండుగ సందర్భంగా ఎక్సైజ్ కమిషనర్ అనుమతితోనే ప్రజలకు తక్కువ ధరతో సరఫరా చేయడానికి తెల్ల బెల్లం తెప్పించా మని వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ సెల్ నెంబర్ 9059 349172 సెక్రటరీ కొండ కిషోర్ తెలిపారు. కొందరు వర్తక సంఘాన్ని దుష్ప్రచారం చేస్తు న్నారని సారా బెల్లం తెచ్చి సరఫరా చేస్తున్నారని భక్షాలకు ఉపయోగపడదని పత్రిక ప్రకటనలు ఇస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దని ప్రజలను కోరారు . ఎక్సైజ్ శాఖ అధికారులు వర్తక సంఘం భవనానికి వచ్చి బెల్లం శాంపిల్ తీసుకొని వెళ్లారని ఎక్సైజ్ అధికారులు పరిశీలించారని సారా బెల్లం కాదని నిర్ధారించారని వారు పేర్కొన్నారు వర్తక సంఘం అభివృద్ధికి సూచనలు సలహాలు ఇవ్వాలి కానీ సంఘంపై తప్పుడు సమాచారం ఇచ్చేవారు మానుకోవాలని కోరారు కిరాణం వ్యాపా రాలు చాలా ఘోరంగా ఉన్నాయని ఇలాంటి సందర్భంలో వర్తక సంఘాన్ని తప్పు దోవ పట్టించకుండా మానుకోవాలని కోరారు వర్తక సంఘానికి సహకరించిన ఎమ్మెల్యే తు డి మెగా రెడ్డికి జిల్లా కలెక్టర్ కు ఎక్సైజ్ అధికారులకు ప్రజల వర్తక సంఘం తరఫున పాలాది సుమన్ కొండ కిషోర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న సిరికొండ

### చిన్నారిని ఆశీర్వదించిన సిరికొండ..



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలంలోని జూకల్ గ్రామాల్లో నిర్వహించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేదమంత్రోచ్చారణాల మధ్యన నిర్వహించిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి సీతారామ లక్ష్మణ హనుమంత సమేత విగ్రహ ప్రతిష్టాపన మహో త్సవంలో తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న మధుసూదనాచారికి గ్రామస్తులు బాణాసంచాను పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజలు చేయించి దేవత మూర్తులకు సంబంధించిన ప్రతిష్టాపన యంత్రాలను మధుసూదన చారి చేత గద్దెలపై పెట్టించారు ఆయన చేతుల మీదుగా విగ్రహాలను ప్రతిష్టించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వరుడు సీతారామ లక్ష్మణ సమేత అనుగ్రహం జూకల్లు గ్రామంలో మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దైవ కృపను పొంది గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యములతో భోగ భాగ్యాలతో తులతూగాలని ఆయన భగవంతున్ని వేడుకున్నారు.. అనంతరం మండలం లోని నైన్ పాక కు చెందిన పత్రిక విలేకరి మొకిడి సతీష్ మమత ల కూతురు సారీ ఫంక్షన్ లో పాల్గొని చిన్నారి స్ఫూర్తి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ జెంబుల చెంద్రమొగిలి చిదిరాల స్కైలాబ్ తణుకు మధు కర్రే అశోక్ రెడ్డి కన్యాబోయిన అశోక్ గొల్లపల్లి రాజు చెంద్రమోగిలి మాజీ సర్పంచ్ మహేందర్, రవి పువ్వాటి హరికృష్ణ అరవిందరెడ్డి ఉప్పుల కిరణ్ గురుకుంట్ల కిరణ్ వేణువంక శ్రీదేవి, రాయిని శ్రీకాంత్ పుష్పక్క ఎండీ జిలాని వెంకటేష్ నాయకులు రాజిరెడ్డి బిక్షపతి నర్సింగరావు వెంకట్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# ఎండల్లో ప్రచారం..

# ప్రాణాలతో చెలగాటం



## కార్యకర్తల్లారా జాగ్రత్త !



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- బతికుంటే బలుసాకు తినొచ్చు.
- కరువు కాలంలో అది కూడా దొరక్కపోవచ్చు.
- ఏ నాయకుడు సాయానికి రాడు.
- ఎన్నికలైపోతే ఏ నాయకుడు గుర్తుంచుకోడు.
- జ్ఞాపకం చేసుకునే వారుండరు.
- ఎగేసుకొని వెళ్లి ఎండల్లో తిరగొద్దు.
- ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.
- కుటుంబాలను ఆగం చేసుకోవద్దు.
- బీరు, బిర్యానీలకు ఆశపడొద్దు.

## మీ కుటుంబ సభ్యులను దిక్కులేనివారిని చేయొద్దు.

**హైదరాబాద్ , నేటిధాత్రి:**

అసలే! ఎండా కాలం. సూరయ్య సుర్రుమంటున్నాడు. భగభగ మండిపోతున్నాడు. ఎప్రిల్ మొదటి వారంలోనే 40 డిగ్రీలు దాటి పరుగులు పెడుగుతున్నారు. ఏడు గంటలకే నిప్పులు కురిపిస్తూ వస్తున్నాడు. సాయంత్రం ఏడుగంటలైనా గూటికి చేరనంటున్నాడు. మధ్యాహ్నం మరీ మంటెక్కి వుంటున్నాడు. బైటకెల్తిరి బిడ్డా మీ సంగతి చూస్తానని హెచ్చరిస్తున్నాడు. నీళ్లెన్ని తాగినా కడుపు చల్లగ కాకుండా గడగడలాడిస్తున్నాడు. ఎండల్లో ఎన్నికలు ఎందుకు పెట్టుకున్నట్లు, నాతోనే పరాచికాలా అన్నట్లు ఉరిమురిమి చంద్రనిప్పులు కక్కుతున్నాడు. వారం రోజుల క్రితం దాకా చల్లగా వున్న సూరీడు ఒక్కసారిగా వాతావణాన్ని బొగ్గుల కొలిమి చేశాడు. ఎండ ప్రచంఢ తాపాన్ని పెంచి బైటకు రండి అని సవాలు విసురుతున్నాడు. మరి ఇలాంటి వేళ ఎన్నికల ప్రచారం అంటే అభ్యర్థులే కాదు, నాయకులు, క్యాడర్ బాగా ఆలోచించుకోవాలి. రోడ్లమీద ర్యాలీలు, రోడ్‌షోలు, కార్నర్ సభలు, ఇంటింటి ప్రచారాలు పెట్టుకోవద్దు. ఉదయం వేళ కొద్ది సేపు, సాయంత్రం ఎంత సేపైనా ప్రచారం పర్వం కొనసాగించుకోవాలి. కాని ఉదయం పది తర్వాత నుంచి ప్రచారం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమే అవుతుంది. ఇంటింటి ప్రచారం చేయడం కొంత మేలే అయినా, రోడ్‌షోలు వంటివి ఎట్టిపరిస్దితుల్లోనూ పెట్టుకోకూడదు. సభలు, సమావేశాల నిర్వహణకు ప్రజలు విముఖత చూపాలి. ఎందుకంటే సభలు ఏర్పాటుచేసే నాయకులు ఎప్పుడూ చల్లగానే వుంటారు. కార్లలో వస్తారు. కాని జనాల తరలింపు కోసం వాడే వాహనాల వల్ల కూడా ప్రజల ఆరోగ్యాల మీద తీవ్ర ప్రభావం చూపొచ్చు. సహజంగా ఇలా ఎండా కాలంలో ఎన్నికలు రావడం చాలా అరుదు. వర్షాకాలంలో వచ్చినా ఇంత ఇబ్బంది వుండదు. కాని నడి ఎండా కాలంలో ఎన్నికలు అంటే రాజకీయ నాయకులకు కూడా ఇబ్బందే..కార్యకర్తలకు ప్రాణసంకటమే.

నాయకులు రమ్మన్నారు కదా! అని కార్యకర్తలు కూడా ఎగేసుకొని వెళ్లకండి. ఎందుకంటే నాయకులు అన్న తర్వాత అంతో ఇంతో సంపాదించిన వారే వుంటారు. ఆర్ధికంగా స్దిరపడిన వాళ్లే ఎక్కువగా వుంటారు. అంతో ఇంతో ఆస్థులు పోగేసుకున్నవాళ్లుంటారు. వారికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తట్టుకోగలరు. వారికి ఏదైనా అయితే ఆ పై స్థాయి నాయకులు చూసుకుంటారు. అవసరమైతే ఆదుకుంటారు. వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటారు. కాని కార్యకర్తల పరిస్థితి వేరు. రోజు తన కూలీ తాను చేసుకొని బతికే బతుకు కార్యకర్తది. జెండా మోయాల్సిన నాడు పార్టీ రూపాయి ఇవ్వకపోయినా, తన సంపాదన నుంచే ఖర్చు పెట్టుకొని, జెండా మోసే కార్యక్రమం అయిపోయిన తర్వాత తిరుగుముఖం పట్టే వెట్టి చాకిరీ బతుకే. అందుకే ఎండా కాలంలో ఎన్నికల ప్రచారం. మీ గ్రామాల వరకు మాత్రమే ప్రచారంలో పాల్గొంటామని చెప్పండి. సభలు, సమావేశాలు, నాయకులు వస్తున్నారు..ర్యాలీలు తీస్తున్నారు. రోడ్‌షోల చేస్తున్నారంటే వెళ్లకండి. రామని తెగేసి చెప్పండి. ఎందుకంటే ఎన్ని ఎన్నికలైనా నాయకులకు కార్యకర్తలతోనే పని. నాయకులతో కార్యకర్తలకు ఎలాంటి వుండదు. ఎన్నికలు అయిపోయాయంటే ఏ నాయకుడు కార్యకర్త గురించి ఆలోచించడు. కేవలం జెండా మోయడానికి, జేజేలు కొట్టడానికి తప్ప కార్యకర్తల సంక్షేమం ఏ పార్టీ తీసుకొదు. చెప్పడానికి చాలా చెబుతారు. మాటలతో మభ్య పెడతారు. ఏ కష్టం వచ్చినా నన్ను కలవమని మాయ మాటలు చెబుతారు. తీరా ఏదైనా అవసరం వస్తే ముఖం చాటేస్తారు. నాయకుల కంటే ముందే ఎగేసుకొని వెళ్లకండి. పార్టీ కోసం, ఎన్నికల్లో గెలుపుకోసం మీరు వెళ్లినా, బీరు , బిర్యాని కోసం వచ్చాడనే అపోహలో నాయకులు వుంటారు. కాకపోతే బైటకు చెప్పరు. చిరునవ్వుతో పలకరిస్తారు. పలువురి ముందు గొప్పగా చెబుతారు. అంతే దానికి కార్యకర్తలు పొంగిపోతారు. మా నాయకుడు భుజం చేయి , బాగున్నావా? అని అన్నాడనో..దగ్గరకు తీసుకొని ఆలింగనం చేసుకున్నాడనో మురిసిపోకు..నీ జీవితం వారికి అంకితం చేయకు.

అసలే మంచి ఎండా కాలం. అందులో కరువు కాలం. ఈ ఎండల్లో తిరిగి తిరిగి వచ్చి వడదెబ్బతో మంచాన పడితే ఏ నాయకుడు వచ్చిన ఆదుకోడు. ఎలా వున్నాడని పరామర్శించేందుకు సమయం తీసుకోడు. ఏదైనా జరగరానిది జరిగితే వచ్చి రాజకీయం కోసం వాడుకుంటారే గాని, ఆ కుటుంబానికి ఎవరూ ఆదుకోరు. పది మందిలో గొప్పలు చెప్పి చేతులు దులుకుంటారు. కనీసం గుర్తుంచుకునే వీలు కూడా వుండదు. ఈ నెల రోజులు తిరిగి తిరిగి అనారోగ్యం పాలై మంచాన పడినా పలకరించేందుకు గెలిచిన వారికి తీరిక వుండదు. ఓడిపోయిన వారు ముఖం చాటేస్తారు. ఎవడెట్లా పోతే నాకేంటి అనుకునే వాళ్లే అంతా...అందువల్ల ఎన్నికల ప్రచారం అనగానే, నాయకుడు ఫోన్ చేశాడని మురిసిపోకు. నాకు మా నాయకుడు ఫోన్ చేసి రమ్మన్నాడని హడావుడి చేయకు. ఇప్పుడు నీ అవసరం మాత్రమే. అందుకే ఫోన్ చేస్తారు. అంతే కాదు ఏ నాయకుడైనా కార్యకర్తలకు మీకు సాయం అందిస్తాను రమ్మని ఏనాడు ఫోన్లు చేయరు.ఏదైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాల్సి వచ్చినప్పుడు కూడా ఎంతిస్తావమనే నాయకులు అడుగుతారు. కాని నా కోసం పనిచేశావని ఉచితంగా టిక్కెట్లు ఇవ్వరు. పైగా సభలకు, సమావేశాలకు తమ గుంపును చూపించుకునేందుకు మాత్రమే నాయకులు పిలుస్తారు. అప్పుడు ఇంత బీరు, బిర్యాని ఇస్తారు. అదే పదివేలని కార్యకర్తలు మురిసిపోతుంటారు. నాయకుడి వెంట పరుగులెత్తుతుంటారు. ఇంతటి ఎండల్లో తిరిగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

నీకంటూ ఓ కుటుంబం వుంటుంది. నీ మీద ఆధారపడి తల్లిదండ్రులు, భార్యాపిల్లలుంటారు. వారిని ఆగం చేయొద్దు. ఎందుకంటే ఎండల వల్ల వడదెబ్బల మూలంగా ప్రాణాలు పోయే ప్రమాదాలున్నాయి. చలికాలంలో సభలకు పెద్ద ఇబ్బందులుండవు. వర్షాకాలం కూడా పెద్దగా సమస్యలు ఎదురుకావు. కాని కేవలం మంచి ఎండా కాలం ఎన్నికలకు చాలా ఇబ్బందికరం. ఇది దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు మసలు కోవాలి. ఈ నెల రోజులే మీతో పని. ఆ తర్వాత మళ్లీ ఐదేళ్ల దాకా మీ ముఖం ఎవరూ చూడరు. మళ్లీ స్దానిక సంస్థల ఎన్నికలు, ఓట్ల నాడే నీతో అవసరం. ఇది తెలుసుకోవాలి. పార్టీల మీద ప్రేమ వుంటే ఓట్లు వేయాలి. ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం కర్తవ్యం. కాని కార్యకర్తల అవతారం ఎత్తి జెండాలు మోస్తూ, జీవితాలు నాశనం చేసుకున్నవారు చాలా మంది వున్నారు. పార్టీలలో పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేకంగా ప్రభుత్వాలు ఏవైన పథకాలు అమలు చేస్తాయా? చేయవు. పైగా ఏదైనా ప్రభుత్వ పథకాలలో ముందు వరసలో నిలబెడతారా? అంటే అదీ వుండదు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే ఇస్తామని నాయకులు చెప్పగలరా? ముందు కార్యకర్తలే ఇస్తామని నాయకులు అనగలరా? ప్రకటించగలరా? అంటే కార్యకర్త ఎప్పుడూ కూరలో కరివేపాకే... వంటలోకి బాగానే వుంటుంది. తినడానికే చేదుగా వుంటుంది. సువాసన ఎంతో బాగా వెదజల్లుతుంది. అందుకే కూరలో పడుతుంది. తినే ముందు తీసిపడేస్తే పళ్లెముందు పనికి రానిదానిగా పడి వుంటుంది. నువ్వు అంతే కార్యకర్త ఆలోచించుకో..ఈ ఎండల్లో ప్రచారాలకు వెళ్తావా? కూరలో కరివేపాకువై పోతావా? అన్నది నీ చేతిలో వుంది. ఇప్పుడు కార్లలో తీసుకుపోతున్నారు..కార్లలో దించిపోతారని అనుకుంటారే గాని, ఎండల్లో తిప్పుతారన్నది మర్చిపోతున్నారు. కారు ప్రయాణం అరగంటో..గంటో అంతే మిగతా సమయమంతా ఎండలోనే...అందుకే ఈ ఎండల్లో మొహమాటానికి వెళ్లకండి. వెళ్లి విగత జీవులు కాకండి. కుటుంబాలను ఆగం చేయకండి. మీ కుటుంబానికి మీరే రక్ష.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999